

# కొన్ని వాస్తవాలు తెలుసుకోండి: COVID-19 వ్యాక్సిన్లు మరియు గర్భధారణ

## నిజానికి, COVID-19 వ్యాక్సిన్లు మరియు గర్భధారణ గురించి బోలెడంత తప్పుడు సమాచారం అందుబాటులో ఉంది. వీటిలో మనకు తెలిసిన కొన్ని వాస్తవాల గురించి తెలుసుకుందాం!

### COVID-19 వ్యాక్సిన్లు గర్భధారణ ముందు, గర్భధారణ సమయంలో, ఆ తర్వాత సురక్షితమైనవి.

తీవ్రమైన COVID-19 అనారోగ్యం నుండి రక్షణ కోసం గర్భధారణ సమయంలో వ్యాక్సిన్ తీసుకోవడాన్ని American College of Obstetricians and Gynecologists (ACOG, అమెరికన్ కాలేజ్ ఆఫ్ అబ్‌స్టెటిషియన్స్ అండ్ గైనకాలజిస్ట్స్) మరియు Centers for Disease Control and Prevention (CDC, సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్) సిఫార్సు చేస్తున్నాయి.

### గర్భవతులకు COVID-19 సోకినట్లయితే, వారు తీవ్రమైన అస్వస్థతకు, కొన్ని ఆరోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంది.

గర్భధారణ సమయంలో లేదా ఆ తర్వాత COVID-19 వల్ల తీవ్ర అనారోగ్యానికి గురైతే, వెంటిలేటర్ అవసరమై ఆసుపత్రిలో అడ్మిట్ చేయాల్సి రావడం, గర్భధారణ సమయంలో సమస్యలు ఎదురుకావడం, నెలలు నిండకుండానే ప్రసవం కావడం లేదా మృత శిశువును ప్రసవించడం లాంటి ప్రమాదాలు గణనీయంగా పెరిగే అవకాశం ఉంది.

### COVID-19 వ్యాక్సిన్‌ల కారణంగా పుట్టుకతోనే లోపాలు రావడం, గర్భస్రావాలు, నెలలు నిండకుండానే ప్రసవం, మృత శిశువును ప్రసవించడం లేదా ఇతర సమస్యలు వస్తాయని అనుకోవడానికి ఎలాంటి ఆధారాలు లేవు.

అయితే, COVID-19 వల్ల ఆ సమస్యలు వస్తాయని తెలుసు.

### మీరు బిడ్డకు పాలిస్తున్నప్పటికీ, వ్యాక్సిన్ వేయించుకోవడం సురక్షితమే.

6 నెలలు వయస్సులో వ్యాక్సిన్ వేసుకునే అర్హత వచ్చే వరకు COVID-19 ఇన్‌ఫెక్షన్ నుండి మీ చిన్నారిని రక్షించడానికి అవసరమయ్యే యాంటీబాడీలు తల్లిపాలు ద్వారా బదిలీ అయ్యే అవకాశముంది.


**వనరులు:**

గర్భధారణ లేదా తల్లిపాలు ఇచ్చే సమయంలో COVID-19 వ్యాక్సిన్లు (cdc.gov) | https://www.cdc.gov/coronavirus/2019-ncov/vaccines/recommendations/pregnancy.html (ఇంగ్లీష్, స్పానిష్, కొరియన్, వియత్నమీస్ మరియు చైనీస్ మాత్రమే)

గర్భవతులు మరియు ఇటీవల గర్భం ధరించిన వారు | CDC | https://www.cdc.gov/coronavirus/2019-ncov/need-extra-precautions/pregnant-people.html (ఇంగ్లీష్ మాత్రమే)

COVID-19 వ్యాక్సిన్ మరియు గర్భధారణ: మీరు ఏం తెలుసుకోవాలి | Johns Hopkins Medicine | https://www.hopkinsmedicine.org/health/conditions-and-diseases/coronavirus/the-covid19-vaccine-and-pregnancy-what-you-need-to-know (ఇంగ్లీష్ మాత్రమే)



Washington State Department of HEALTH

DOH 825-049 August 2023 Telugu



ఈ పత్రాన్ని మరొక ఆకృతిలో అభ్యర్థించడానికి, *1-800-525-0127* కు సంప్రదించండి. చెవిటితనం ఉన్న వినియోగదారులు, దయచేసి *711 (Washington Relay)* కు కాల్ చేయండి లేదా *civil.rights@doh.wa.gov* కు ఇమెయిల్ పంపండి.


Vaccinate WA

CovidVaccineWA.org